జగన్‌తోనే రాష్ట్రంలో సుపరిపాలన

- అభివృద్ధి, సంక్షేమం ఆయనతోనే సాధ్యం
- ఉత్సాహంగా 'వై ఏపీ నీడ్స్ జగన్'

కడియం: రాష్ట్రంలో సుపరిపాలన, అన్ని వర్గాల సంక్షేమం కోసం మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే రావాలని వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్, ఏపీ స్టేట్ గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ అన్నారు. ఏపీకి జగనే ఎందుకు కావాలంటే (వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమం బుధవారం జేగురుపాడు సచివాలయం 2లో జరిగింది. పార్టీ మండల అధ్యక్షుడు, జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్‌చంద్ర స్టాలిన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చందన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సీఎంగా మరోసారి జగన్ ఉండాలని కోరుకుంటున్నారన్నారు. అంతకు ముందు జరిగిన అవగాహనా సమావేశంలో సీఎంగా రాష్ట్రానికి జగన్ చేసిన మేలుపై అవగాహన కల్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. నాలుగున్నరేళ్లలో జేగురుపాడు గ్రామంలో రూ. 21.93 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. వాటికి సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. గృహసారథులు, కన్వీనర్లు రోజుకు పది కుటుంబాలను కలుసుకుని జగనన్న సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ తాడాల విష్ణుచక్రవర్తి, మాజీ ఎంపీటీసీ నాగిరెడ్డి వీర శివాజీ, పుట్టా సత్యనారాయణ, వరసాల మాధవరావు, పార్టీ నాయకులు, గృహసారథులు, వార్డు వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాత జగన్

రాజమహేంద్రవరం సిటీ: గతంలో తెలుగుదేశం ప్రభుత్వ పాలన, నేటి జగనన్న సంక్షేమ పాలనలో తేడాలను ప్రజలు గమనించాలని, సంక్షేమ ప్రదాతగా రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి జగనన్నకు ఆశీసులు అందించాలని వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ కోరారు. ఒకటో డివిజన్‌లోని రెండో నంబర్‌నారాయణపురం సచివాలయం, నాలుగో డివిజన్‌లోని 8వ నంబర్ రాజేందర్ నగర్ సచివాలయం, 37, 38 డివిజన్ల పరిధిలో 72వ నంబర్ హరిపురం సచివాలయం, 24వ డివిజన్ 54 నంబర్ కేవీఆర్ స్వామి రోడ్డు సచివాలయాల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయం కేంద్రంగా జరిగిన లబ్ధి, అభివృద్ధి ప్రజలకు నిర్మాణాత్మకంగా తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమాల్లో మజ్జి అప్పారావు, బర్రె కొండబాబు, బాలాజీ రెడ్డి, పోలు విజయలక్ష్మి, మానే దొరబాబు, బొంత శ్రీహరి, బెజవాడ రాజ్‌కుమార్, పెంకే సురేష్, కొత్త విజయ రాజ్యలక్ష్మి, అరవ సురేష్ పాల్గొన్నారు.

ప్రతి పేదవాడికీ భరోసా

రాజమహేంద్రవరం రూరల్: ప్రతి పేదవాడి గడపకూ సంక్షేమాన్ని దరిచేర్చి, తానున్నానే భరోసా కల్పించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని మండల జేసీఎస్ ఇన్‌చార్జి తాటికొండ విష్ణుమూర్తి అన్నారు. హుకుంపేట గ్రామ సచివాలయం–3 పరిధిలో బుధవారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముందుగా నోడల్ ఆఫీసర్, ఈవోపీఆర్‌అండ్‌ఆర్డీ తాడికృష్ణ, తాటికొండ విష్ణు సచివాలయ కన్వీనర్లతో కలిసి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగనన్న బుక్‌లెట్‌ను విడుదల చేశారు. అలాగే సెంటర్‌లో పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గుంట్రు వెంకటరావు, రాష్ట్ర ముస్లిం సంచార జాతుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ షకీలా బేగం, సచివాలయ కన్వీనర్లు చిర్రా గణేష్, బీదం రాజు, ముక్కపాటి రాంబాబు, గిరజాల శ్రీనివాసరావు, వీర్ల నాగు, షేక్ షరీఫ్ పాల్గొన్నారు.


జేగురుపాడులో డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్


వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్న సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్


మా నమ్మకం నువ్వే జగనన్న బుక్‌లెట్‌ను విడుదల చేస్తున్న తాటికొండ విష్ణుమూర్తి


28వ డివిజన్‌లో పార్టీ పతాకాన్ని ఎగురవేస్తున్న మింది నాగేంద్ర తదితరులు

అన్ని వర్గాలకు సమన్యాయం

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): అన్ని వర్గాల ప్రజలకూ సమన్యాయం చేస్తూ రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి మింది నాగేంద్ర అన్నారు. రూరల్ నియోజకవర్గ పరిధిలోని 28వ డివిజన్ ఇన్నీసుపేట 3 వార్డు సచివాలయం వద్ద బుధవారం ఆర్యాపురం అర్బన్‌బ్యాంకు మాజీ డైరెక్టర్ బిల్డర్ చిన్న ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి మింది నాగేంద్ర, డివిజన్ల జేసీఎస్ ఇన్‌చార్జి కొప్పినీడి ప్రసాద్‌బాబు (రాజమౌళి) ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. అనంతరం డివిజన్‌లో ప్రజలకు అందజేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ భవాని, సచివాలయ కన్వీనర్లు బూర కనక లింగేశ్వరరావు, సంకు సత్తిరాజు, దువ్వాడ గౌరీశంకర్, రాజరాజేశ్వరి, కేలం క్రాంతి, భాస్కర్, కొసన అర్జునరావు, దాలిపటి చిన్న, జలారు రాజు, భద్రరావు, అబ్బులు, అచ్చిరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు దుంపా చంద్రారెడ్డి, కల్లి అప్పలరెడ్డి, పడమట కామరాజు, రొక్కం వంశీ, పడమటి నాగమణి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గడప గడపకూ..

- పథకాలతో మెరుగైన జీవనం
- వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్లు నాగేశ్వర్, డాక్టర్ శ్రీనివాస్

కడియం/రాజమహేంద్రవరం సిటీ: ప్రజా సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూపొందించారని వైఎస్సార్ సీపీ రూరల్, సిటీ కోఆర్డినేటర్లు చందన నాగేశ్వర్, డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. తమ నియోజకవర్గాల్లో బుధవారం ఆయా కార్యక్రమాలు నిర్వహించారు. కడియం మండలం మురమండ సచివాలయం 2 పరిధిలోని ఎస్సీ పేట, అంబేడ్కర్ కాలనీ, జమ్మిచెట్టు సెంటర్, సూర్యకాలనీ, గణపతినగర్ తదితర ప్రాంతాల్లో రూరల్ కోఆర్డినేటర్, ఏపీజీఅండ్‌బీసీ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ పర్యటించారు. సర్పంచ్ అయినవిల్లి రుక్మిణీ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ మెల్లిమి మంగ మంగరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి సీఎం వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. సీఎంగా జగన్‌ను మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. స్థానికుల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు. డ్రైనేజీ, డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గారపాటి బుజ్జిబాబు, ఈదర దీనదయాళ్, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు యర్రా సూర్యనారాయణ, సచివాలయ కన్వీనర్లు పల్లి ప్రసాద్, పైడిమళ్ల శాంతకుమారి, కొప్పాక రమణ, బిళ్లకుర్తి గంగాజలం, యండమూరి ముత్యాలరావు, తూలురి సుబ్బారావు, బీరక సత్యనారాయణ, బలుగూరి గోవిందరావు, అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


మురమండలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్


42వ డివిజన్‌లో పర్యటిస్తున్న సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్

42వ డివిజన్‌లో..

స్థానిక 42వ డివిజన్‌లో వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జి నామన వాసు ఆధ్వర్యంలో బుధవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఆ డివిజన్‌లోని ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. సీఎం జగన్ అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు పథకాలు అమలు చేస్తున్నారన్నారు. సంక్షేమ ప్రదాతగా నిలిచిన జగనన్నను మరోసారి మీరంతా దీవించాలని కోరారు. రత్నంపేటలో 78, 79, 80 సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమంలో నిర్వహించారు. స్థానికులు వీధి లైట్ల సమస్యను తెలపగా, పరిష్కారానికి చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, గోదావరి పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు టీకే విశ్వేశ్వర రెడ్డి, క్లస్టర్ ప్రెసిడెంట్ మజ్జి అప్పారావు, గౌతమీ జీవకారుణ్యసంఘం చైర్మన్ బర్రె కొండబాబు, పార్టీ నాయకులు పీతా రామకృష్ణ, వజ్రనాథ్, జాలా నటరాజ్ పాల్గొన్నారు.

చిత్రలేఖనంతో పిల్లల్లో సృజనాత్మకత

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): చిత్రలేఖనంతో విద్యార్థుల్లో ఆలోచనాశక్తి, సృజనాత్మకత పెరుగుతుందని, వెయ్యిమాటల్లోని భావాన్ని ఒక చిత్రం ద్వారా తెలపవచ్చని ప్రపంచ రికార్డ్ గ్రహీత, ప్రముఖ చిత్రకారుడు పుప్పాల బాపిరాజు అన్నారు. బుధవారం స్థానిక ఇన్నీసుపేట శాఖా గ్రంథాలయంలో రాజమహేంద్రి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పుప్పాల బాపిరాజు విద్యార్థులకు చిత్రలేఖనంపై పలు సూచనలు చేశారు. జూనియర్లకు మీకు నచ్చిన చిత్రం, సీనియర్లకు ప్రపంచశాంతి అనే అంశాలపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్టు జాయింట్ సెక్రటరీ ఆదిరెడ్డి శ్రీనివాస్, ట్రస్టు ఫౌండర్ మెంబర్ బొడ్డు శ్రీనివాసరావు, లైబ్రేరియన్ శ్రీదేవి పాల్గొన్నారు.

ఆల్కాట్‌తోట శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. విశ్రాంత రైల్వే ఉద్యోగి ఎం.సత్యనారాయణ పుస్తక ప్రదర్శనను ప్రారంభించి, గ్రంథాలయాల విశిష్టతను వివరించారు. గ్రంథాలయాధికారి కొత్తపల్లి రమ్యశ్రీ పాల్గొన్నారు.

కడియం: స్థానిక శాఖా గ్రంథాలయంలో పుస్తక సమీక్ష నిర్వహించారు. ముఖ్య అతిథులుగా యూనియన్ బ్యాంకు సీనియర్ మేనేజర్ ముత్యాల సూర్యనారాయణ, పరసా వెంకటేశ్వరరావు హాజరయ్యారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. లైబ్రేరియన్ శెట్టిపల్లి శ్రీదేవి నిర్మల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు గాయత్రి పాల్గొన్నారు.

ప్రకాశం నగర్: పుస్తక పఠనంతో జ్ఞాపక శక్తి పెరుగుతుందని అర్బన్ రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ బి.దిలీప్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక సీతం పేట ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు మహనీయుల చరిత్రలు, జనరల్ నాలెడ్జి పుస్తకాలు ఎక్కువ చదవాలన్నారు. విశ్రాంత ఎల్ఐసీ ఆఫీసర్ చెక్కా తాతారావు, ఏ.కృష్ణ శర్మ, లైబ్రేరియన్ ఎం.వీరలింగం, డి.రాజు పాల్గొన్నారు.

= దానవాయిపేట మహిళా గ్రంథాలయం, శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత తెలుగు పండిట్ ముంగండి సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. లైబ్రేరియన్లు పి.పవన్ కుమార్, అబ్బిరెడ్డి చంద్ర పద్మాదేవి పాల్గొన్నారు.


చిత్రలేఖనం పోటీలను పర్యవేక్షిస్తున్న చిత్రకారుడు పుప్పాల బాపిరాజు

కఠిన నిర్ణయాలతో మనుగడ సాధ్యం

- ఎంపీ భరత్ రామ్
- ఘనంగా సహకార వారోత్సవాలు

రాజమహేంద్రవరం సిటీ: సహకార సంఘాలు ఉన్నతంగా మనుగడ సాగించాలంటే పాలకవర్గాలు, బ్యాంకు అధికారులు, సిబ్బంది కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటేనే సాధ్యమవుతుందని ఎంపీ మార్గాని భరత్ రామ్ సూచించారు. బుధవారం నగరంలోని ది ఆర్యాపురం కోపరేటివ్ బ్యాంకు కార్యాలయంలో 70వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు వ్యవస్థాపకుడు స్వర్గీయ సరిపెల్ల విశ్వేశ్వర ప్రసాద్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కో ఆపరేటివ్ బ్యాంకు పతాకాన్ని ఎంపీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్యాంకును అభివృద్ధి దిశగా నడిపించడానికి అందరి సహకారం చాలా అవసరమన్నారు. నష్టాలను అధిగమించడానికి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. అనంతరం బ్యాంకు పాలకవర్గం, అధికారులు ఎంపీ భరత్‌ను సత్కరించారు. కార్యక్రమంలో డీసీఓ ఉమామహేశ్వరరావు, సీఈఓ, డీఆర్ ఇన్నీసుపేట కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ కోళ్ల బాబు, అన్నపూర్ణ రాజు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ భరత్ రామ్

వైద్యశిబిరాల్లో 2.30 లక్షల మందికి సేవలు

రాజమహేంద్రవరం రూరల్: జిల్లాలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాల్లో 2.30 లక్షల మందికి వైద్యసేవలు అందించినట్టు వైఎస్సార్ సీపీ జిల్లా వైద్యవిభాగం అధ్యక్షురాలు డాక్టర్ అనసూరి పద్మలత అన్నారు. బుధవారం రాజవోలు సచివాలయం –2 పరిధిలోని విలేజ్ హెల్త్ క్లినిక్‌లో వైద్యశిబిరం నిర్వహించారు. తహసీల్దార్ పైడి చిన్నారావు, ధవళేశ్వరం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కె.సుధాకర్, మాజీ ఎంపీటీసీ నక్కా శ్యాంబాబు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పెయ్యల రాజేష్ ప్రారంభించారు. అనంతరం వైద్యశిబిరాన్ని డాక్టర్ అనసూరి పద్మలత సందర్శించారు. 532 మంది వైద్యసేవలు పొందగా, 8 మందిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రిఫర్ చేశారు. పంచాయతీ కార్యదర్శి జి.కాశీవిశ్వనాథ్, సచివాలయ కన్వీనర్లు సింహాద్రి రామలక్ష్మి, సంగిశెట్టి సత్యనారాయణ, బూసి కృష్ణ, కాకరపర్తి కన్నబాబు, చోడదాసి కేతన, జిత్తుక వసంత్ కుమార్ పాల్గొన్నారు.


మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్ అనసూరి పద్మలత

క్రికెట్ జోష్.. ఫుల్ హుషార్

ప్రకాశం నగర్: ప్రపంచ కప్‌లో భాగంగా తొలి సెమీఫైనల్‌లో న్యూజిలాండ్‌తో తన దేశం తలపడింది. బుధవారం జరిగిన ఈ మ్యాచ్ సందర్భంగా నగరంలో క్రికెట్ జోష్ నిండింది. యువత, పెద్దలు, పిల్లలు.. ఎక్కడ చూసినా క్రికెట్ మ్యాచ్‌ను వీక్షిస్తూ సందడి చేశారు. ఆర్ట్స్ కళాశాలలో 20/50 బిగ్ స్క్రీన్‌ను ఎంపీ భరత్ రామ్ ఏర్పాటు చేశారు. దీంతో అక్కడ ఉదయం నుంచే అక్కడ సందడి నెలకొంది. భారత ఆటగాళ్ల సమన్వయంతో ఆడి విజయం సాధించడంతో ప్రాంగణమంతా అభిమానులు కేరింతలతో దద్దరిల్లింది. విరాట్ కోహ్లీ వన్డేల్లో 50వ శతకం సాధించి, సచిన్ టెండూల్కర్ రికార్డును అధిగమించడంతో సంబరాలు మిన్నంటాయి. కాగా.. ఎంపీ భరత్ రామ్ మ్యాచ్‌ను వీక్షిస్తూ అభిమానులను ఉత్సాహ పరిచారు.


ఆర్ట్స్ కళాశాలలో మ్యాచ్‌ను వీక్షిస్తున్న ఎంపీ భరత్ రామ్


ఏర్పాటు చేసిన భారీ స్క్రీన్

బ్యాడ్మింటన్ పోటీలకు సత్యశ్రీ ఎంపిక

ప్రకాశం నగర్: ఏలూరు సీఆర్ రెడ్డి కళాశాలలో జరిగిన బ్యాడ్మింటన్ అంతర్ కళాశాల పోటీల్లో ఎస్‌కేవీటీ విద్యార్థిని ఏ.పావని వెంకట సత్యశ్రీ ప్రథమ స్థానంలో నిలిచిందని కళాశాల ప్రిన్సిపాల్ ఎబల్ రాజబాబు బుధవారం ప్రకటనలో తెలిపారు. మైసూర్‌లోని బెల్గావ్‌లోని విశ్వేశ్వరయ్య టెక్నాలజీ యూనివర్సిటీలో డిసెంబర్‌లో జరిగే అంతర్జాతీయ దక్షిణ భారత విశ్వవిద్యాలయాల టోర్నమెంట్‌కు ఆమె అర్హత సాధించిందన్నారు. సత్యశ్రీని స్పోర్ట్స్ విభాగ అధిపతి పీఏ కిషోర్ బాబు, డీవీ రమణమూర్తి, పీవీబీ సంజీవరావు, మేడూరు నరసింహ అభినందించారన్నారు.

క్లుప్తంగా

19న స్కాలర్‌షిప్ పరీక్ష

రాజమహేంద్రవరం రూరల్: స్థానిక కవలగొయ్యిలోని ఫ్యూచర్ కిడ్స్ గ్లోబల్ స్కూల్‌లో ఈనెల 19న స్కాలర్‌షిప్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శేషగిరిధర్ తెలిపారు. రాజమహేంద్రవరం, పరిసర ప్రాంతాల విద్యార్థులు దీనిని వినియోగించుకోవాలన్నారు. స్టేట్, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ విద్యార్థులందరూ ఈ పరీక్ష రాయడానికి అర్హులేనన్నారు. 3వ తరగతి నుంచి 10 వరకూ చదివే విద్యార్థులకు వారి పాఠ్యాంశాల ఆధారంగా ప్రశ్నాపత్రం ఉంటుందన్నారు. ఆరోజు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ పరీక్ష జరుగుతుందన్నారు. ఇతర వివరాలకు 94924 27799, 70138 61644 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

జాతీయ చిత్రలేఖనం పోటీలో ధార్షిత్ ప్రతిభ



కంబాలచెరువు: జాతీయ చిత్రలేఖనం పోటీల్లో రాజమహేంద్రవరానికి చెందిన మోటూరి ధార్షిత్ ప్రథమ బహుమతి సాధించాడు. ఆన్‌లైన్ సైబర్ ప్రమాదాలు, భద్రతా చర్యలపై ఇంటర్నెట్ వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ, మై గవర్నమెంట్, సైబర్ స్వచ్ఛ కేంద్ర, నేషనల్ ఈ గవర్నెన్స్ డివిజన్, డిజిటల్ ఇండియా సంయుక్తంగా ఆ పోటీని నిర్వహించాయి. ఐడెంటిటీ తెఫ్ట్, డిజిటల్ ఫుట్ ప్రింట్ ఇన్ సైబర్ స్పేస్ అనే అంశంపై జరిగిన ఈ పోటీలకు దేశవ్యాప్తంగా వందల మంది పోటీపడ్డారు. ప్రగతి ఇంజినీరింగ్ కళాశాలలో సీఎస్ఈ మూడో సంవత్సరం చదువుతున్న ధార్షిత్ ప్రథమ స్థానం సాధించాడు. అతడికి నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందజేశారు. ధార్షిత్‌కు కాలేజీ చైర్మన్ పి.కృష్ణారావు, ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

నాసాకు విద్యార్థుల ప్రాజెక్టులు


ప్రాజెక్టులు పంపించిన విద్యార్థులు

కంబాలచెరువు: సీతంపేటలోని చైతన్య ఇంగ్లిష్ మీడియం స్కూల్లో చదువుతున్న 13 మంది విద్యార్థులు నాసాకు వివిధ రకాల ప్రాజెక్టులు తయారు చేసి పంపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ట్స్ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ప్రొఫెసర్ సంజీవ్ కుమార్ విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ సైన్స్ ప్రాజెక్టుల ఆవశ్యకతను విద్యార్థులను తెలియజేశారు. అనంతరం వారికి టీషర్టులు, బ్యాడ్జీలు, పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ పి.మహేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే పరిశోధనలపై ఆసక్తి చూపాలన్నారు. ఏజీఎం ఎం.సురేష్, రీజినల్ ఇన్‌చార్జి వై.రామాంజనేయులు, జోనల్ కోఆర్డినేటర్ రామారావు, డీన్ కె.రాజు తదితరులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

రేషన్ బియ్యం స్వాధీనం

కడియం: అక్రమంగా రవాణా చేస్తున్న పీడీఎస్ బియ్యాన్ని మండలంలోని వెంకాయమ్మపేట గ్రామం వద్ద విజిలెన్స్ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. 30.20 క్వింటాళ్ల చౌక బియ్యాన్ని, రవాణాకు వినియోగిస్తున్న వ్యాన్‌ను స్వాధీనం చేసుకుని, అక్రమ రవాణాకు పాల్పడుతున్న పసలపూడి గంగరావు, వేర్ల వెంకటరమణను అదుపులోకి తీసుకున్నారు. వీరిపై క్రిమినల్ కేసులు నమోదుకు పోలీసులకు సిఫారసు చేశారు. బియ్యాన్ని మోరంపూడి సమీపంలో కార్డుదారుల నుంచి కొనుగోలు చేసి, ఆలమూరు మండలంలోని ఇటుక బట్టీల్లోని కార్మికులకు అమ్ముతున్నట్లుగా నిర్ధారించారు. ఈ దాడుల్లో విజిలెన్స్ సిబ్బంది నాగ వెంకటరాజు, విజయకుమార్, లోవరాజు పాల్గొన్నారు.

చిన్నారి ఆరోగ్యంపై ఆరా

రాజమహేంద్రవరం సిటీ: జిల్లాలో పోషకాహారం లోపం గల పిల్లలను దత్తత తీసుకుని, వారికి పౌష్టికాహారం అందించాలని ప్రజలకు కమిషనర్ కె.దినేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. బంగారు కొండ పథకం ద్వారా తాను దత్తత తీసుకున్న గోరక్షణపేటలోని షేక్ ఫారూక్ ఆరోగ్య పరిస్థితిపై బుధవారం ఆయన ఆరా తీశారు.

400 మందికి వైద్య పరీక్షలు

కంబాలచెరువు: స్థానిక ఆర్అండ్‌బీ కాలనీలోని కమ్యూనిటీ హాలు వద్ద కబోడ్ చారిటబుల్ ట్రస్టు డైరెక్టర్ రాజు, ట్రస్టు సేవకులు అల్లంకి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో సుమారు 400 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. బీపీ, సుగర్, జనరల్, కంటి సమస్యలు, చిన్న పిల్లల్లో సమస్యలను పరీక్షించి, పలు జాగ్రత్తలు తెలియజేశారు.

27, 28 తేదీల్లో మహాధర్నా

ప్రకాశం నగర్: బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 27, 28 తేదీల్లో విజయవాడలో జరిగే మహాధర్నాకు తరలిరావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జట్లు లేబర్ యూనియన్ కార్యాలయంలో యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, పారిశ్రామికవేత్తలకు లాభం చేకూర్చేలా మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చిందన్నారు.

చందన నాగేశ్వర్ పరామర్శ

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): స్థానిక 18వ డివిజన్‌కు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు చల్లా వరప్రసాద్‌ను బుధవారం ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ పరామర్శించారు. ఇటీవల వరప్రసాద్‌కు గుండె పోటు రావడంతో రాజున్యూరో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని నాగేశ్వర్ అడిగి తెలుసుకున్నారు. నాగేశ్వర్ వెంట మింది నాగేంద్ర, రాజమౌళి, షేక్ ఇమామ్, బిల్డర్ చిన్న ఉన్నారు.

సెంట్రల్ జైలు సందర్శన


సెంట్రల్ జైలును పరిశీలిస్తున్న హరీష్ కుమార్ గుప్తా

కంబాలచెరువు: రాజమహేంద్రవరం కేంద్ర కారాగారాన్ని రాష్ట్ర హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, కరెక్షనల్ సర్వీసెస్ హరీష్ కుమార్ గుప్తా బుధవారం సందర్శించారు. రాజమహేంద్రవరంలో జైళ్ల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పెట్రోలు బంక్, జైలు ఉద్యోగులకు నిర్మిస్తున్న రీజినల్ శిక్షణా కేంద్రం ప్రారంభోత్సవాలకు ఆయన హాజరయ్యారు. ఈ నేపథ్యంలో సెంట్రల్ జైలులో పరిస్థితులను పరిశీలించారు. రిమాండ్, శిక్ష పడిన ఖైదీలతో నేరుగా మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్రంలోని అన్ని జైళ్ల అధికారులతో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన వెంట డీఐజీ ఎం.రవికిరణ్, జైలు సూపరింటెండెంట్ ఎస్.రాహుల్, విశాఖపట్నం కేంద్రకారాగార పర్యవేక్షణాధికారి ఎస్.కిషోర్ కుమార్ ఉన్నారు.

లోక్ అదాలత్‌పై సమావేశం

కంబాలచెరువు: ఉమ్మడి జిల్లా పరిధిలో డిసెంబర్ 9న జరిగే జాతీయ లోక్ అదాలత్‌పై జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత బుధవారం కోర్టు ఆవరణలో పబ్లిక్ ప్రాసిక్యూటర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, గవర్నమెంట్ ప్లీడర్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్యానల్ లాయర్లతో సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల సివిల్, క్రిమినల్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులను జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించాలన్నారు.

అతిథి ఉపన్యాసం

కంబాలచెరువు: ఉత్తర, ఈశాన్య రాష్ట్రాలలోని జీవన శైలిపై ఆర్ట్స్ కళాశాలలో బుధవారం అతిథి ఉపన్యాసం జరిగింది. వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ ఎస్.రామారావు మాట్లాడుతూ జీవ నదులు, వాటి వైవిధ్యం, ప్రాముఖ్యలను వివరించారు. ఉత్తర ఈశాన్య రాష్ట్రాలలోని అడవుల్లో జీవ వనరులు, వాటి వైవిధ్యాలపై పరిశోధనలు నిర్వహించారన్నారు. కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ కె.రామచంద్రరావు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి పడిపూజ


పడిపూజలో పాల్గొన్న శ్రీనివాసులురెడ్డి, చిత్రంలో జక్కంపూడి రాజా, విజయలక్ష్మి తదితరులు

రాజమహేంద్రవరం రూరల్: బొమ్మూరులో గొందేశి పూర్ణచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు, న్యాయవాది గొందేశి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. బ్రహ్మశ్రీ నందకృష్ణ నంబూద్రి స్వామి పడిపూజ మహోత్సవం జరపగా, ఏడిద శివస్వామి బృందం భజన కార్యక్రమం ఆకట్టుకుంది. వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి అయ్యప్పస్వామి పాటలను ఆలపించారు. రాజానగరం ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

